

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శుక్రవారం 24 నవంబర్ 2023

# అగమవ్వొద్దు గోసపడొద్దు..!

- ప్రజలే మాకు బాసులు..!
- ఈసారి వచ్చేది మా ప్రభుత్వమే..!
- పటాన్ చెరు అభివృద్ధి మీ చేతుల్లోనే..!
- చేసిన అభివృద్ధి కొంచమే చేయాల్సింది చాలా ఉంది..!
- గూడెంను ఆశీర్వదించండి..!
- ముఖ్యమంత్రి కేసీఆర్.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పటాన్ చెరు నియోజకవర్గం లో ఇంకా చేయాల్సిన అభివృద్ధి ఎంతో ఉందనీ,ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కొంతవరకేనని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ప్రజలు ఓట్లు వేసే సమయంలో ఆగమాగం అయ్యి గోస పడుద్దని మూడోసారి గూడెం మహిపాల్ రెడ్డిని ఆశీర్వదించి అభివృద్ధిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30న జరగనున్న తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం నాడు పటాన్చెరు లోని ఎల్లంకి కళాశాల సమీప మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో మన దేశం లో ఇప్పటికి కూడా రావలసిన పరిణతి రాలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నేతలు నోటికి వచ్చిన అబద్ధాలు, ఆచరణ సాధ్యం కానీ వాగ్దానాలు ఇస్తూ హడావుడి జరుపుతూ ఉంటారని అన్నారు.

వివరాలు 2లో






### నీ అవినీతి, భూకబ్జా...
# లెక్కలు తీస్తా..!

- వందల కోట్ల భూముల కబ్జా రికార్డు నా దగ్గర ఉంది..!
- నియోజకవర్గ ప్రజలు నిన్ను చూసి ఈసడించుకుంటున్నారు..!
- మీ బిడ్డనై వస్తున్నా ఆశీర్వదించండి..!
- నీ నోట నా జపం..!నైతిక విజయం నాదే..!
- పటాన్ చెరు నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్..!





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; నీ అవినీతి భూకబ్జా లెక్కలు పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని,ఈ నెల 30న జరిగే తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల్లో నిన్ను శాశ్వతంగా ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ ప్రస్తుత ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి ని ఉద్దేశించి బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు.

వివరాలు 2లో

### కేసీఆర్ అవినీతి పై...
# విచారణ చేయిస్తాం..!

- కేసీఆర్ అవినీతి పై సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జీతో విచారణ చేయిస్తాం
- తెలంగాణలో మార్పు కోసం బీజేపీకి ఓటు వెయ్యాలి.
- కాళేశ్వరం కేటీఆర్ కు ఏటీఎంల మారింది.
- హైదరాబాద్లో నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో రూ.వెయ్యి కోట్ల అవినీతి.
- అధికారంలోకి వస్తే అవినీతిపై కెసిఆర్ ని జైల్లో పెడతాం.
- ప్రధానమంత్రి గరీబ్ యోజన కింది 5 కిలోల బియ్యం, గోదుమలు అందిస్తున్న
- కాంగ్రెస్ మాటలకు గ్యారెంటీ లేదని, కాంగ్రెస్ సర్కారు వస్తే కర్ణాటకలాగా అవుతుంది.
- రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులకుఓట్లు వేసి గెలిపించాలి.

: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జే.పీ నడ్డా





వివరాలు 2లో

### అయ్యకు ఫామ్ హౌస్
# కొడుకుకు గెస్ట్ హౌస్

- వారికి రెస్ట్ ఇచ్చే టైం వచ్చింది
- పాలన మరిచి ఫామ్ హౌస్ లలో పంటున్నరు
- బి ఆర్ ఎస్ మేనిఫెస్టో లో ఏముందో కేటీఆర్ కి తెలువదు
- కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో – లేదంటే బట్టలుడాదిస్తా
- రఘునందన్ రావుని భారీ మెజారిటీ తో గెలిపించండి
- దౌల్తాబాద్ రోడ్ షోలో ఎంపీ ధర్మపురి అరవింద్



వివరాలు 8లో

# అగమవ్వొద్దు గోసపడోద్దు..!

*మొదటిపేజీ తరువాయి...*

యూరప్ దేశాలలో, అమెరికా దేశంలో ఇంత పెద్ద సభలు కూడా జరగవని వాళ్ళు టీవీల ద్వారానే ఆ పార్టీల యొక్క మెసేజ్ చూసి ఓట్లు వేస్తా రన్నారు.అటువంటి పరిణాతి,అటువంటి మెచ్యూరిటీ మన దగ్గర కూడా రావాలని కోరుతున్నానన్నారు. ఎలక్షన్లు వస్తే ఏం జరుగుతుంది అని మీరు అనుకుంటారు.కానీ అంతటితో అయిపోదనీ అక్కడి నుంచే అసలు పని ఉంటుందని అన్నారు. ఇక్కడ గెలిచే అభ్యర్థి ఎవరు గెలుస్తారో వాళ్ళ పార్టీ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వస్తది అన్న సెంటిమెంట్ ఉంది.రాబోయే ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రం యొక్క భవిష్యత్తు పటాన్చెరు నియోజకవర్గ ఫలితాలపై ఆధారపడి ఉందని రాష్ట్ర భవిష్యత్తు, మీ అందరి తలరాతలు కూడా నిర్దేశించబడతాయి అని అన్నారు మంచి వాళ్ల చేతుల్లో అధికారం పెట్టాలని,మంచి ప్రభుత్వం వస్తే మంచి జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రణాళికలు లేని నాయకత్వాన్ని నమ్ముకుని ఓటు వేసి చేసిన అభివృద్ధిని కొంటూ పడనీయకుండా చూసుకునే బాధ్యత పటాన్చెరు నియోజకవర్గ ప్రజలపై ఉందని అన్నారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులను మాత్రమే కాకుండా వారితో ఉన్న పార్టీలను చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు బీఆర్ఎస్ నుండి మహిపాల్ రెడ్డి పోటీలో ఉన్నారు ఇంకా ఇతర పార్టీలు అలాగే స్వతంత్ర అభ్యర్థులు ఉంటారని అన్నారు. అయితే ఓటు వేసే ముందు బాగా ఆలోచించుకొని ఓటు వేయాలని సూచించారు. మనం ఓటు వేసే అభ్యర్థి మన కోసం పాటుపడతాడా,ఆయన మంచి చెడ్డ ఏమిటి విచారించాలి. మనం ఓటు వేసే పార్టీల చరిత్ర ఏంది. ఆ పార్టీలు గెలిస్తే ఏం చేస్తాయి.ఈ రాష్ట్రం గురించి ఆ పార్టీలకు ఉన్న అవగాహన ఏందీ.ప్రజలు, పేదల గురించి వాళ్ళ దృక్పదం ఏంది. రైతుల గురించి,కార్మికుల గురించి వాళ్ళ ఆలోచన సరళి ఏమిటి.ఇవన్నీ మీరు ఆలోచించి సమర్థుడైన నేతలకు ఓటు వేయాలి అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల దగ్గర ఉండే ఒకే ఒక వజ్రాయుధం మీ ఓటు అది ఆగమాగం వేస్తే బురదలో పోసిన పన్నీరుగా మారుతుంది. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి మీ గ్రామాలలో,మీ బస్తీలలో, మీ పారిశ్రామిక వాడలలో చర్చ చేయండి అని పిలుపునిచ్చారు. రాయో రత్నమో ఏందో గుర్తుపట్టండి అని కోరుతున్నానన్నారు. అప్పుడే మనకు మంచి జరుగుతుంది అని తెలిపారు. ఈ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ50 ఏళ్లు పరిపాలించింది.మీరు అన్ని విషయాలు ఆలోచించాలి.ఒక పటాన్చెరు ను ఉదాహరణ తీసుకుంటే ఇక్కడ పరిశ్రమల కాలుష్యం వల్ల మీకు ఎటువంటి నీళ్ళు తాపినారో ప్రజలు గుర్తు తెచ్చుకోవాలన్నారు ఆ నీళ్లు తాగితే ఎటువంటి జబ్బులు వచ్చేవో, చర్మవ్యాధులు వచ్చేవో ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఈరోజు మన సొంత రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నాం అధికారంలో ఉన్నాం అభివృద్ధి చేసుకోవాలన్న ఈ క్షణమైన ఆలోచన ఉంటుంది కనుక అందరూ బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలన్నారు. మిషన్ భగీరథ తో ప్రతి ఇంటికి నీళ్లు పొద్దున్నే అందిస్తున్నాం. ప్రతిరోజు పరిశుభ్రమైన నీళ్లు అందిస్తున్నం. మీకు ఇప్పుడు ఆ జబ్బుల బాధ కూడా తప్పింది.ఆ రోగాల బాధ కూడా తప్పింది. పటాన్చెరు నియోజకవర్గ పారిశ్రామిక వాడకార్మికుల అవసరాల కోసం ఇక్కడ 350 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసుకున్నాం అని అన్నారు.సుల్తాన్పూర్ లో మెడికల్ డివైసెస్ పార్క్ తెచ్చాం. గుండెకు వేసే స్టెంట్స్ కూడా ఇక్కడే తయారు చేసే పరిశ్రమలను సైతం మీ పారిశ్రామిక వాడికే తెప్పించాం అని అన్నారు. కంటి వెలుగు అద్దాలు 80 లక్షల మందికి ఇచ్చిన రాష్ట్రంగా మన తెలంగాణ చరిత్రలో నిలిచింది. పటాన్చెరు నియోజకవర్గం నుండి ముగ్గురు కార్పొరేటర్లు కూడా ఉన్నారు ఇక అభివృద్ధికి తిరుగులేని ప్రాంతంగా పారిశ్రామిక వాడ నిలుస్తుందని అన్నారు.కాలుష్యం లేనటువంటి ఐటీ పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున రాబోతున్నాయని అన్నారు. పటాన్చెరు ప్రాంతంలో మొన్నటి వరకు 200 కాలనీలు ఉండగా నేడు అవి 400 కాలనీలకు ఎదిగింది అని అన్నారు. ఈ ప్రాంతం ఒక మినీ ఇండియా ఇక్కడ అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన మనుషులు ఉంటారు.కార్మికులకు కార్యకర్తలకు నేను ఒక మనవి చేస్తున్నాను. ఒకప్పుడు కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదు, మంచినీళ్లు లేవు,సాగు నీరు లేవు, రాష్ట్రమంతా పెద్ద ఆకలి చావులు,చేనేత కార్మికుల ఆత్మహత్యలు,రైతులు వ్యవసాయం చేసుకోవడానికి అనుకూలంగా లేని పరిస్థితులు వలస పోయేటటువంటి పరిస్థితులు ఉండేవి. మహబూబ్ నగర్,నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు ఎండాకాలం వస్తే బతుకుదెరువు కోసం హైదరాబాదులో ఆటో నడుపుకొని జీవనాధారం పొందేవారు. కాంగ్రెస్ రాజ్యంలో ఎన్నడూ కూడా కరెంట్ సక్కగా రాక పోయేది.నాకు చాలా మంది కార్మికులు చెప్పేవారు అని గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.ఒక్కటి తర్వాత ఒకటి మీ ప్రాంతానికి కాలుష్యం లేని అన్ని రకాల పరిశ్రమలను తెప్పించడానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు.మీ ప్రాంతం ఇప్పుడు హైదరాబాదులో అంతర్భాగమైంది.కాబట్టి మీ ప్రాంతం గురించి నిరంతరం ప్రభుత్వంలో ఆలోచనలు జరుగుతూనే ఉంటాయి అని అన్నారు.ఇంతకుముందు ఇక్కడ ఓట్ల సంఖ్య రెండు లక్షలు ఉండేవి అవి ఇప్పుడు నాలుగు లక్షలకు ఓట్లు పెరిగినాయి. ఇక్కడి నుంచి దేశం నుండి అన్ని రాష్ట్రాల ప్రజలు జీవనోపాధి నిమిత్తం వచ్చి జీవిస్తున్నారు. ఎక్కడి వారైనా ఇక్కడ ఉంటే వారు తెలంగాణ వారి వారికి అన్ని రకాల పథకాలతో పాటు ప్రతి ఒక్కరికి 75 గజాల ప్లాట్లు ఇప్పించడానికి కృషి చేస్తామని అన్నారు. ఇంతకుముందు వచ్చినప్పుడు మీ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆర్డిఓ ఆఫీస్,సబ్ రిజిస్టర్ ఆఫీస్ కావాలి అని అడిగినారు వాటిని ఒకేరోజులో జీవోలకు ఆమోదం తెలిపినాము అని అన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ ఎవరికి గులాము కాదని మాకు బాసులు ఢిల్లీ గల్లీలో లేరని తెలంగాణలో ప్రతి పౌరుడు మాకు బాసేనని అన్నారు తెలంగాణ ప్రజలకు జవాబుదారీగా ఉండి సస్యశ్యామల పరిపాలన అందిస్తామని ఈ నెల 30న జరిగే సాధారణ ఎన్నికల్లో గూడెం మహిపాల్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ బహిరంగ సభలో గూడెం మహిపాల్ రెడ్డి తో పాటు నియోజకవర్గ నేతలు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అవినీతి పై... విచారణ చేయిస్తాం..!

## : బీజేపీ జాతీయ అధ్యక్షుడు జే.పీ నడ్డా

*మొదటిపేజీ తరువాయి...*

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పాలనలో జరిగిన అవినీతి పై సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జీతో విచారణ చేయిస్తామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జే.పీ నడ్డా అన్నారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బీజేపీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణలో మార్పు కోసం బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కాళేశ్వరం కేటీఆర్ కు ఏటీఎంల మారిందని, అదే విధంగా హైదరాబాద్లో నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో రూ.వెయ్యి కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ధరణి పేరిట ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్నారని, బీజేపీ అధికారంలోకి వస్తే దానిని తీసివేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు కేసీఆర్ కుటుంబ పాలన సాగించారని, బీఆర్ఎస్ కుటుంబ పార్టీ అని కేసీఆర్, కేటీఆర్, కవిత, అల్లుడు ఉన్నారన్నారు. అదే విధంగా రాజ్యాంగానికి విరుద్ధంగా మైనార్టీలకు 4 శాతం నుంచి 12 శాతం రిజర్వేషన్లు పెంచుతామన్నారని, మేము వస్తే రిజర్వేషన్లు ఎత్తివేసి ఓబీసీలకు ఇస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు గుంజుకోవడానికి ధరణి తెచ్చారన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే అవినీతిపై కేసీఆర్ను జైల్లో వేస్తామన్నారు.మియాపూర్ భూ దందా ప్రభుత్వ భూములలో అవినీతి, వెయ్యి కోట్ల అవినీతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో జరిగిందని ఆరోపించారు. దళిత్ బంధు ఎవ్వరికైనా లాభం జరిగిందా..30శాతం కమిషన్ తీసుకున్నారని, కేసీఆర్ స్వయంగా చెప్పాడని, మా ఎమ్మెల్యేలు 30 శాతం కమిషన్ తీసుకున్నాడన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను కేసీఆర్ ఆపివేశారన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ బీమా యోజన 20లక్షల ఇండ్లు మోడీ మంజూరు చేస్తే దానిని ఇక్కడ కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇండ్లుగా మార్చారని, ఎవ్వరికైనా వచ్చిందా అంటూ ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోడీ దేశాన్ని ముందుకు తీసుకుపోయారని, దేశ ఏకానమీ ప్రపంచంలో 5వ స్థానంలో ఉందన్నారు. మళ్లీ గెలిస్తే మూడవ స్థానానికి తీసుకువస్తామన్నారు. 9 సంవత్సరాల క్రితం మొబైల్ మేడిన్ చైనా ఉంటే ఇప్పుడు మేడ్ ఇన్ ఇండియా ఉందన్నారు. దేశం వెలిగిపోతుంది.తెలంగాణ వెలుగాలంటే బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి గరీబ్ యోజన కింది 5 కిలోల బియ్యం, గోదుమలు అందిస్తున్నామని తెలిపారు. ఆయుస్మాన్ భారత్ దేశంలోని 50లక్షల ప్రజలకు వైద్యం అందుతుందని, తెలంగాణలో దానిని ముఖ్యమంత్రి ఆపివేశారని ఆరోపించారు. కేసీఆర్, కాంగ్రెస్ మాటలకు గ్యారెంటీ లేదని, కాంగ్రెస్ సర్కారు వస్తే కర్ణాటకలాగా అవుతుందని, కేసీఆర్ వస్తే కుటుంబ వస్తుందన్నారు. పాలన పెట్రోల్ పై, డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తామని, రూ.2500ఇన్పుట్ సబ్సీడీ రైతులకు ఇస్తాం, పసుపుబోర్డు ఇచ్చాం.మార్కెటింగ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ సంవత్సరానికి నాలుగు సిలిండర్లుఉచితంగా ఇస్తామని, ఆడపిల్లలు పుడితే రూ. 2లక్షలుబాండ్ ఇస్తామని ప్రకటించారు. డిగ్రీ వరకు చదివేవిద్యార్థులకు ఉచితంగా ల్యాప్ టాప్ అందిస్తామన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పేదలకు వైద్యానికి రూ.10లక్షలు, పేదలకు ఇంటి స్థలం, నిర్మాణానికి సాయంచేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులకుఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలోబీజేపీ అభ్యర్థులు పులిమామిడి రాజు, సంగప్ప, జిల్లాఅధ్యక్షుడు నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొండాపురం జగన్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీ అవినీతి, భూకబ్జా... లెక్కలు తీస్తా..!

*మొదటిపేజీ తరువాయి...*

గురువారం చిట్కుల్ గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.తాను పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందితే చేయబోయే కార్యక్రమాల మేనిఫెస్టోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు.గత 60 రోజులలో తాను చేసిన పాదయాత్ర లో ఎన్నో సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు.ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే పాలన అందిస్తానన్నారు.నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను కుటుంబాల సమస్యలనుగ్రామాల సమస్యలను దగ్గర నుండి చూసిన వ్యక్తినని తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని అన్నారు.ఈ నెల 30న జరిగే ఎన్నికలలో బీఎస్పీ తరఫున పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఎప్పుడైతే తన పేరు ఆయన నోట వచ్చిందో అప్పుడే గూడెం మహిపాల్ రెడ్డి పై తాను నైతిక విజయం సాధించాననీ అన్నారు.ఎప్పుడు చూసినా తాను మచ్చలేని నాయకుడిని అని చెప్పుకునే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చరిత్ర మొత్తం భూ కబ్జాలు,అవినీతి, బెదిరింపులే కనిపిస్తాయని అన్నారు.చిట్కుల్, ముత్తంగి,ఐలాపూర్,అమీన్ పూర్,పటేల్ గూడ,జిన్నారం ఇంకా ఏ ఊరు,ఏ ప్రాంతం తమ దృష్టిలో పడకుండా ఉన్నాయో చూపించాలని అన్నారు.ఎమ్మెల్యే ఆయన సోదరుడు భూ కబ్జాల రికార్డు తమ వద్ద ఉన్నాయని త్వరలో అన్ని సాక్షాలతో బహిరంగ పరుస్తామని అన్నారు. ఎమ్మెల్యే కబ్జా,బెదిరింపుల బాగోతాలు ఇవి మచ్చుకకు మాత్రమేనని ఇంకా చాలా ఉన్నాయని అన్ని వివరంగా సాక్షాలతో పాటు త్వరలో మీడియా ముందు ఎండగడతామని హెచ్చరించారు.ఎవరైనా సరే తాను తప్పు చేసినట్లు నిరూపిస్తే ముఖ్యమంత్రి సమక్షంలో తప్పుకుంటానని సవాలు విసిరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి నైతిక విలువలు ఉంటే తాను విసిరిన సవాలుకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఫోర్జరీకి గురైన ఓ ప్లాటుకు సంబంధించిన డాక్యుమెంట్లు నీలం మధు మీడియా ముందు ప్రదర్శించారు.మీరు మచ్చలేని ప్రజాప్రతినిధి వైతే ఇదిగో సాక్ష్యం ఇక మాటమీద ఉండడం నీ ఇష్టం అని అన్నారు.మీ మీద పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో మీకు మూడవ తారీకు తెలుస్తుందని అన్నారు.నియోజకవర్గ ప్రజల్లో గణనీయ మార్పు వచ్చిందనీ మూడో తారీఖున కళ్ళుబైర్లు కమ్మే ఫలితాలు ఇవ్వబోతున్నారని అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు నియోజకవర్గ ప్రజలపై ఎక్కి తొక్కిన మీరు ఎన్నికలు రాగానే వంగి,వంగి దండాలు పెడితే మరిచిపోయే స్థితిలో నియోజకవర్గ ప్రజలు లేరనే విషయం గుర్తించాలన్నారు. ఎప్పుడైతే ప్రస్తుత ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించే బదులు తన జపం చేస్తున్నప్పుడే తన చేతిలో గూడెం ఓడిపోబోతున్నారన్న అయోమయంలో పడ్డారని అన్నారు.నమ్మి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాల్సింది పోయి తన అనుచరులను తప్ప నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నారా అని నిలదీశారు. జిన్నారం మండలంలో భూములను కబ్జా చేయాలని చూస్తే అక్కడి నుండి స్థానికులు తరిమిన విషయం తమరు మర్చిపోయినా ప్రజలు మరువలేరని గుర్తు చేశారు. సొలక్పల్లి, రాళ్లకత్వ,శివానగర్, కొడకంచి,లక్డారం,రుద్రారం గ్రామాలలో తమరు చేసిన నిర్వాహకం గురించి ఆయా గ్రామాల ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరం లేనంతగా తమరు చేసిన కబ్జాల గురించి ప్రజలు లోతుగా తెలుసుకున్నారన్నారు. నియోజకవర్గంలో తమరి నిర్వాకం వల్లే డబుల్ బెడ్రూంల ఇండ్ల సముదాయం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయింది అని అన్నారు.హంగామా,ఆర్భాటాలతో ప్రారంభించుకున్న కొల్లూరు,కర్దనూరు గ్రామాలలోని డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్లను ఆయా ప్రాంత నిరుపేదలకు ఇప్పించ్చుకోలేని అసమర్థ పాలన సాగించారని దుయ్యబట్టారు.సొంత ఇంటి కల నెరవేరుతుందన్న ఆనందంలో ఉన్న కర్దనూర్, కొల్లూరు ప్రాంత నిరుపేదల కళ్ళల్లో కన్నీరు రావడానికి కారణమైన మీరు ఆయా గ్రామాలలో ఓట్లు అడగడానికి అర్హులా అని ప్రశ్నించారు.ఈ విలేకరుల సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడి తో పాటు జిల్లా బీఎస్పీ నాయకులు,మైనార్టీ విభాగం నాయకులు,బీఎస్పీ కార్యకర్తలు పెద్ద

# కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సభకు తరలిన పార్టీ శ్రేణులు



జిన్నారం మేజర్ న్యూస్:అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి మద్దతుగా సీ.ఎం కేసీఆర్ పటాన్చెరువు ప్రజా ఆశీర్వాద సభకు బొల్లారం మున్సిపల్ పరిధికి చెందిన బి.ఆర్.ఎస్ శ్రేణులు వంద వాహనాల్లో దాదాపు రెండు వేల మంది బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీని బీ.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు వి.హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు గోపాలమ్మ , జయమ్మ , చంద్రయ్య , స్థానిక నాయకులు వి.యాది రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు , సంతోష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ , రమణయ్య , చక్రపాణి , చంద్రారెడ్డి , దిననాథ్, రాజారామ్, సాయినాథ్ రెడ్డి , వెంకటయ్య, నర్సింహా రాజు , పాస్టర్లు శంకర్, అబ్రహం , జోసెఫ్ , సీతామహాలక్ష్మి , లక్కన్ , శ్రీను , నరేందర్, రమేష్ , సత్యనారాయణ , వెంకటేష్ , శేఖర్ , రవితేజ, సతీష్, సురేష్ , విక్కీ , సాయి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మా అంభి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.


**Format C-1**

*(for Candidate to Publish in Newspapers,TV)*

**Declaration about criminal cases**

(As per the Judgment dated 25th September 2018. of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors Vs Union of India & Anr)

Name and address of candidate: **MUPPARAM PRAKASHAM**
**S/O MUPPARAM GNANANANDHAM,**
**H.No.: 8-41, SC NEW COLONY,**
**Village: DAKOOR,**
**Mandal: ANDOLE,**
**District: Sangareddy, Telangana State -502270**

Name of political party : **BAHUJAN SAMAJ PARTY**

Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

*Name of Constituency: **36-ANDOLE(SC)**

I **MUPPARAM PRAKASHAM** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned And brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | 92/2021 DISTRICT COURT-SRD | 519/2019 Patancheru | - PENDING- | 143,149, 188, 290, 341, IPC STRIKE ON NH 65 ISNAPUR X ROAD, PATANCHERU |

(B) Details about cases of conviction for criminal offences

| Sl.no | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment Imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

"In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- Signature of Candidate
MUPPARAM PRAKASHAM


# పరిశ్రలు రాకుండా అడ్డుకున్నది దామోదరే

- 50 ఏళ్లలో చేయని అభివృద్ధి పదంలో చేసి చూపించాం
- ఎన్నికల ప్రచారంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి



మునిపల్లి, మేజర్ న్యూస్ : అందోల్ నియోజకవర్గంలో నిరుద్యోగుల కోసం పరిశ్రమలు తీసుకవస్తే వాటిని రాకుండా మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ్మ అడ్డుకున్నాడని, అట్ల అయితే అభివృద్ధి జరుగుతదని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు మండల కేంద్రమైన మునిపల్లితోపాటు పెద్దలోడి, లింగంపల్లి, కంకోల్, బోడపల్లి, తక్కడపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో అందోల్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని గుర్తు చేశారు. అందుకు గత 2018 ఎన్నికల్లో స్థానికేతరులకు సాన చెల్లం లేకుండా చేసి లోకల్ అనే నినాదంతో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించ విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు తనపై నమ్మకం ఉంచి తనను గెలిపించడంతో ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేశానని అన్నారు. కానీ అందోల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, పరిశ్రమలు తీసుకువస్తే వాడిని అడుగునందుకు మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ ప్రయత్నించారని ఆరోపించారు. అలాగే మునిపల్లి మండలంలోని లింగంపల్లిలో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్, జోగిపేటకు మరో పరిశ్రమలు వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అనుకుంటే వాటిని సైతం దామోదర్ అడ్డుకున్నారని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు అధికారంలో ఉండి చేయలేని అభివృద్ధి.. పదేళ్ల టిఆర్ఎస్ పాలన సీఎం కేసీఆర్ చేసి చూపించారని వివరించారు. ఆందోల్ అభివృద్ధికి నిరోధకులుగా దామోదర్ తయారయ్యారని ఫైరయ్యారు. అందుకే కుట్రలు చేస్తూ పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఫుడ్ ప్రాసీసింగ్ యూనిట్ పెట్టి ఉంటే స్థానికులకు 5 వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని గుర్తు చేశారు.ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించి తీరుతాం ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మరో ఆరు నెలల్లో అందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలం లింగంపల్లి లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించిన తీరుతమన్నారు క్రాంతి కిరణ్. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ వద్దని కేసు వేసినోళ్లు.. విత్ డ్రా చేసుకోవాలనుకుంటే 3 లక్షలు అడుగుతున్నారు అని మండి పడ్డారు.కాంగ్రెస్ కు ఓటేస్తే కరెంట్ కట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మునిపల్లి మండలం లింగంపల్లిలో పర్యటించారు. స్థానిక నేతలతో కలిసి కెసిఆర్ భరోసా హామీలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే.. 24 గంటల కరెంట్ 3 గంటల కరెంట్ ఇస్తారన్నారు.

**కెసిఆర్ తోనే అభివృద్ధి**

పదేళ్ల క్రితం గ్రామాలు ఎలా ఉండేనో.. ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు అలోచించి ఓటేయాలని పిలుపు నిచ్చారు. పాలనపై అవగాహన లేను కాంగ్రెస్ కు ఓటేస్తే మోసపోతారని గుర్తు చేశారు. కెసిఆర్ వచ్చాకే తెలంగాణ, గ్రామాలు అభివృద్ధి మొదలైందని అన్నారు. అందుకు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బాలయ్య, ఎంపీపీ శైలజ శివశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతరసాయికుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్? కుమార్, ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, వైస్ ఎంపీపీ ఖమ్రోద్దీన్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ 8 వార్డులో ఇంటింటి ప్రచారం

: కౌన్సిలర్ లావణ్య దుర్గారెడ్డి



తూప్రాన్:మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ 8వ వార్డు లో ఆ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య దుర్గారెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని ఇతర పార్టీల వారు చెప్పే మాయమాటలు నమ్మొద్దు అన్నారు. మన గజ్వేల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సంక్షేమ పథకాలను జనాల్లోకి తీసుకెళ్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వ రావడం ఖాయం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి..







దుబ్బాక సూర్య మేజర్ న్యూస్:కెసిఆర్ ప్రభుత్వ పాలనలో పేద ప్రజలకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం దుబ్బాక నియోజక వర్గ కేంద్రం లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా మాట్లాడారు కెసిఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రము భ్రస్తుపటిందని అన్నారు ఉద్యోగాలు లేవు నియామకాలు లేవు.మామ అల్లుళ్ల దోపిడీ దొంగల ముఠా గా మారిందని ఆరోపించారు కుటుంబ పాలన గా మారిందని ఎద్దేవాచేశారు.ఈ దుబ్బాక నియోజక వర్గంలో స్వర్గీయ ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని తెలిపారు పది సంవత్సరాల లో ఎంపీ గా పని చేసిన బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ఎక్కడి ప్రజలకు ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు  ఇప్పుడు బి ఆర్ ఎస్ అద్యర్తిగా పోటీ చేసి ఏమి చేస్తారో మీరే ఆలోచించండి కెసిఆర్ పామ్ హౌస్ దగ్గర తిరుగు తారో ఏమి చేస్తారో చూడాలి.కెసిఆర్ నీరోజులు దగ్గర పడ్డాయి చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూమ్ కట్టించి అందులో ఉంచుతామని హెచ్చరించారు.  బై బై కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ వస్తుంది అని తెలిపారు.స్వర్గీయ ముత్యం రెడ్డి పాలన లో మంత్రిగా ఉన్న అతని భార్య విజయమ్మ వ్యవసాయం చేస్తూ బ్రతికిందన్నారు.తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అమెరికా లో ఉన్నాడని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.దుబ్బాక నియోజక వర్గ ఎమ్మెల్యే గా గెలిపించాలని ప్రజలను కోరారు.అంతకు ముందు అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తా ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు..

# ప్రజల వద్దకే పాలన తెస్తా

- ఇండిపెండెంట్ గజ్వేల్ నియోజకవర్గం అభ్యర్థి బక్క సాధేశ్
- యాపిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలి



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ఇండిపెండెంట్ అభ్యర్థి మున్సిపాలిటీలోని ప్రచారం నిర్వహించారు, గజ్వేల్ నియోజకవర్గం నుంచి యాపిల్ గుర్తుకు ఓటు వేసి  గెలిపించాలని అభ్యర్థి పేర్కొన్నారు, ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాలు వేయించడం కోసం పోరాటం చేస్తానని అలాగే ప్రభుత్వం విద్య వైద్య ప్రథమ స్థానాన్ని కల్పించడంలో ముందంజలో ఉంటానని ప్రజాస్వామ్యంలో భవిష్యత్తు మార్పు కోసమే నేను ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని గత 9 సంవత్సరాల కాలంలో ప్రభుత్వాల్లో విద్య వైద్య రంగాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించారని పేర్కొన్నారు, కెసిఆర్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఒకరిపై ఒకరు పోటీ చేసుకొని ప్రజలను మోసం చేస్తున్నారని పేద ప్రజలను పేదల భూములు గుంజుకొని భూములను వ్యాపారస్తులకు అమ్మి వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం తెలిపారు.

# హుస్నాబాద్ లో బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరు

- సతీష్ కుమార్ గెలుపు చారిత్రాత్మక అవసరం
- తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి



కోహెడ మేజర్ న్యూస్:కోహెడ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్ నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి మండల యువజన విద్యార్థి నాయకులతో కలిసి విలేఖర్లతో మాట్లాడుతూ..హుస్నాబాద్ లో బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరని 13 సంవత్సరాల తర్వాత నేను మంత్రి హరీష్ రావు సమక్షంలో ఎమ్మెల్యేసతీష్ కుమార్ ఆధ్వర్యంలో తిరిగి పార్టీలోకి రావడం సంతోషంగా ఉందని ఆహ్వానించిన పార్టీ నాయకులకు శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గానికి 5000 కోట్ల పైచిలుకు నిధులు అభివృద్ధి కోసం తీసుకొచ్చారని 3000 కోట్ల పైచిలుకు సంక్షేమ పథకాల ద్వారా హుస్నాబాద్ ప్రజలకు చేరువయ్యాయని ఇది గొప్ప విషయమని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నవంబర్ 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి చారిత్రాత్మక తీర్పునీయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులు యువత పార్టీ శ్రేణుల అందరినీ సమన్వయపరచుకొని సతీష్ కుమార్ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్, మండల యువత అధ్యక్షులు జాలిగం శంకర్,గోవిందు వెంకటేశం,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేల్పుల శంకర్,మండల యువత ఉపాధ్యక్షులు తోట రాజకుమార్,సోషల్ మీడియా ఉపాధ్యక్షులు వజ్జపల్లి శ్రీనివాస్, మైసంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పోలవేణి కుమార్ స్వామి,కోహెడ యువత అధ్యక్షులు పెసరు సుధాకర్,గోవిందు సురేష్,యువత నాయకులు కొనవేని బాలకిషన్,పండుగ సంజీవ్,ఎర్రవెల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# పేదల పక్షపాతి కేసీఆర్



కొండపాక మేజర్ న్యూస్ :  రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఎంపీటీసీల పోరం రాష్ట్ర అధ్యక్షులు దేవి రవీందర్ అన్నారు గురువారం కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలో ఇంటింటా ప్రచారం ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డి ఎన్నికల సమన్వయకర్త లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు బారాస పార్టీ భారీ మెజార్టీతో గెలవాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ఇంటింటి తిరుగుతూ కేసీఆర్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు కొండపాక మండల పరిధిలోని రవీంద్ర నగర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కోడెల మల్లేశం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడవసారి గెలిపించి హ్యాట్రిక్ సీఎంగా చూడాలని వారన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ బిజెపి ఎన్నికల ముందే వస్తారు తప్ప మళ్ళీ ప్రజలకు కనబడని వారన్నారు ప్రజల్లో ఉండే వాడిని ఎన్నుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు దేవి నరసింహులు ఈగ స్వామి బిక్షపతి కర్ణాకర్ నరేష్ శివకుమార్ రాజు మైసయ్య చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి హరీష్ రావు..



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ :సంగారెడ్డిలో గౌడ సంఘం  ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు నక్క నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.  ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేసీఆర్ వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి చేశారు. పని చేసే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని మంత్రి కోరారు. సర్దార్ పాపన్న విగ్రహం ట్యాంక్ బండ్ మీద పెట్టి గౌడన్నలను ఎంతో గౌరవించామని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రాష్ట్ర గీతా కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి  కుమార్ గౌడ్   గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ కలుగుతా కార్మిక సంఘం అధ్యక్షుడు ఆశన్న గౌడ్ జనరల్ సెక్రెటరీ రమేష్ గౌడ్  రాములు గౌడ్ హనుమంతు గౌడ్  జడ్పిటిసి మనోహర్ గౌడ్  సుదర్శన్ గౌడ్ జిల్లాకు సంబంధించిన గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## త్రిష దామోదర రాజనర్సింహ



టెక్మాల్ సూర్య మేజర్ న్యూస్ ; తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని.. ప్రజలు కోరుకునేది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అని త్రిష దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం మండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష పల్వంచలో మండల అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు పిజే విఠల్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి తో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా త్రిష మాట్లాడుతూ.. పదేళ్ల నుంచి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. బంగారు తెలంగాణ పేరుతో కెసిఆర్ ప్రజలను మోసం చేశారని వాపోయారు.గ్రామాల్లో పర్యటిస్తుంటే ఇందిరమ్మ ఇండ్లు కనిపిస్తున్నాయనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎక్కడ కట్టారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమి లేదని గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ని సాకుగా చెప్పుకుంటూ ఓట్లు దండుకోవడం తప్ప ఆందోల్ కు చేసింది మీ లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో టేక్మాల్ మండలం అభివృద్ధిలో శూన్యమని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోకుండా వచ్చే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జగన్ రెడ్డి ,పులి రవి,పులి సుభాష్,సంజీవరెడ్డి, బల్ రెడ్డి,నవీన్,రామకృష్ణ,రాజు తదితరులు ఉన్నారు.

# మోడీ బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించిన

## ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

కేంద్ర స్పెషల్ బృందాలు, మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్ష, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



తూప్రాన్ : మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. నవంబర్ 26న నిర్వహించనున్న బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డు బ్రాహ్మణ పల్లి టాటా కాఫీ పక్కన నిర్వహించనున్న బహిరంగ సభ స్థలాన్ని జిల్లా కలెక్టర్ రాజర్ష జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డి, సిఐ శ్రీధర్ తో పాటు సిఐలు తూప్రాన్ డివిజన్ సంబంధించిన ఎస్ఐలు ఇంటెలిజెంట్ అధికారులు పరిశీలిస్తున్నారు. బిజెపి నాయకులు నాయకులతో కలిసి బిజెపి సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మట్టెల ఆంజనేయులు యాదవ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, పరిశీలించారు. అక్కడ సభా స్థలాన్ని చదును చేయిస్తూ, ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తాటికొండ రాజయ్య, గిరీష్ రెడ్డి, మధు సూదన్ రెడ్డి, కౌన్సిలర్ జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, తాటి విఠల్, జంగం పేట సాయిబాబా, రాజేందర్ రెడ్డి, మురళి, వేణుగోపాల్, మహేష్ గౌడ్, కార్తీక్ గౌడ్, మన్నేసాయి, శరత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని...

# ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకోవాలి

- పార్టీ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి
- డిప్యూటీ ఎన్నికల అధికారి మరియు అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు కు ఫిర్యాదు
- కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండన్ సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ నెల 9న విడుదల చేసిన లేఖలో ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికి మెదక్ అసెంబ్లీ నియోజక వర్గంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వ్యవహారాలు కొనసాగిస్తున్న ఎమ్మెల్యే పద్మా రెడ్డి భర్త. దేవేందర్ రెడ్డి నేరుగా పార్టీ కండూవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ... పార్టీ వ్యవహారాలు మొత్తంగా ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ లోనే కొనసాగించడం విడ్డూరకరంగా ఉందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు న్యాయావాది జీవన్ రావు లు జిల్లా డిప్యూటి ఎన్నికల అధికారి మరియు అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లుకు గురువారం కలెక్టరేట్ లో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం విడ్డూరకరంగా ఉందని అన్నారు. తక్షణమే ప్రభుత్వ క్యాంప్ కార్యాలయం ను తమ ఆధీనంలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల రాజేష్, బొజ్జ పవన్, కౌన్సిలర్ లు దాయర లింగం, అవారి శేకర్, అఫ్జల్ తో పాటు తదితరులు

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను

## ఆశీర్వదించిన ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ వివాహ వేడుకలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ రాయికోడ్ మండలం జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్ కుమారుడు మదుకర్ పాటిల్ స్వాతి పాటిల్ వివాహం గురువారం నాడు జహీరాబాద్ లో ఎన్ కన్వినేషన్ ఫంక్షన్ హాల్ వివాహం రంగ రంగ వైభవంగా జరిగింది ఈయొక్క వివాహ వేడుకకు అందోల్ నియోజవర్గం ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈయొక్క కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మఠం బిక్షపతి, మాజీ జడ్పీ జిల్లా చైర్మన్ బాలయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ప్రశాంత్ పాటిల్, సర్పంచ్ సంతోష్ పాటిల్, మరియు తదితరులు బంధుమిత్రులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు

# తీగలకుంటపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న

## ఎంపీపీ కొక్కులకీర్తి సురేష్, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి

కోహెడ మేజర్ న్యూస్ కోహెడ మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కార్యకర్తల తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఈవీఎం బ్యాలెట్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ నాలుగో నెంబర్ కారు గుర్తుకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన పథకాలను ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్న ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్.ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ ని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మీ ఆశీర్వాదమే ఎమ్మెల్యేసతీష్ కి గెలుపు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు జ్యోతి శ్రీకాంత్,గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి రవీందర్,ఏఎంసి డైరెక్టర్ లింగారెడ్డి, వట్టిపల్లి మాధవరెడ్డి, గొట్టం తిరుపతిరెడ్డి, దాశెట్టి ఆసిరెడ్డి, తాడిచెట్టి రాజు, దయ్యాల రాజు, తాడిచెట్టి దయానంద్, గొట్టం మధుమోహన్ రెడ్డి, చిలుకూరి ప్రశాంత్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# సంగారెడ్డిలో ముస్లిం మైనారిటీల సమావేశం.



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డిలో ముస్లిం మైనారిటీల సమావేశం గురువారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ను ఆశీర్వాదించడానికి వచ్చిన ముస్లిం సోదరులకు మంత్రి హరీష్ రావు ధన్యవాదాలు తెలిపారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు. షాది ముబారక్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. సదాశివ పేటలో ఖబరిస్తాన్ కోసం 5 ఎకరాలు ఇచ్చామని అన్నారు.

# బీసీ ముఖ్యమంత్రితోనే సామాజిక తెలంగాణ

## బీసీ ముఖ్యమంత్రితోనే సామాజిక తెలంగాణ

### : జనసేన అధినేత పవన్ కళ్యాణ్



చేగుంట మేజర్ న్యూస్ :- తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యకులైన బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన నాడే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు .గురువారం మండల కేంద్రమైన చేగుంటలోని గాంధీ చౌరస్తా వద్ద జరిగిన భారతీయ జనతా పార్టీ దుబ్బాక నియోజకవర్గం అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో మహిళలు ,యువతి యువకులు పాల్గొన్న ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుపడతాయి అన్న ఉద్దేశంతో పోరాడి సాధించుకున్న తెలంగాణను సామాజిక తెలంగాణగా మార్చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు .సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏనాడు బలహీన వర్గాలకు ముఖ్య మంత్రి పదవి దక్కలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారతీయ జనతా పార్టీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన విషయాన్ని తెలంగాణ బలహీన వర్గాలు గుర్తించి, కమలం పువ్వుకు ఓటేసి ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని ,బీసీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అప్పుడే రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు పూర్తిస్థాయి మేలు చేకూరుతుందని తెలిపారు. ఆ వర్గం భవిష్యత్ తరాలు ఉన్నతమైన జీవితాలను అనుభవించే అవకాశం ఉంటుందన్నారు. బలహీన వర్గాలు రాష్ట్రాన్ని పాలించగలిగిన నాడు రాష్ట్రం ఉన్నత స్థాయిలో నిలవగలుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని ఉద్యమాన్ని నడిపించిన దుబ్బాక నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావును గెలిపించాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే సత్తా ఉన్న వకీలుగా ఆయనకు మంచి పేరు ఉందన్నారు. బై ఎన్నికలలో గెలిపించిన రఘునందన్ రావు అసెంబ్లీలో గొంతెత్తి పోరాడిన తీరు మీ అందరికీ తెలిసిందేనన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు .డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే తెలంగాణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. ఉచిత విద్య ,వైద్యం అందిస్తామన్న బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్ రావును గెలిపించాలన్నారు .బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తెలంగాణకు ఎన్నో నిధులు ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం విమర్శించడం మానడం లేదన్నారు. రాష్ట్రంలోని ప్రతి పల్లెలో జరిగిన అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరిగాయి అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. నిజాయితీగల బిజెపి పార్టీని గెలిపిస్తేనే తెలంగాణ రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు .జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు భారతీయ జనతా పార్టీకి పనిచేస్తూ కమలం పువ్వుకు ఓటేయించాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బిజెపి దుబ్బాక నియోజకవర్గం అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు చింతల భూపాల్, మాజీ ఎంపీపీ పాండు ,చేగుంట మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు రాంచందర్, సర్పంచులు ఎల్లారెడ్డి ,ప్రవళిక బిక్షపతి ,రెడ్డిపల్లి ఎంపీటీసీ రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది సుజాత రఘుపతి ,మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య, మాజీ సర్పంచులు మంద బాలచందర్ ,రఘువీర్ రావు, బెదరబోయిన నాగభూషణం, మాజీ పిఏసిఎస్ చైర్మన్ తాడెం వెంగళరావు బిజెపి నాయకులు రణం గణేష్ రవికుమార్, చంద్రశేఖర్ గౌడ్ ,సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి



రాయపోల్, మేజర్ న్యూస్: సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయని రాయపోల్ వార్డు సభ్యులు పంబాల శ్రీనివాస్, బీఆర్ఎస్వి జిల్లా నాయకులు రాంపల్లి సతీష్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పథకాలను సమవుజ్జిగా ప్రవేశ పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందన్నారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.గత మూడు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధి వెనక్కి వెళ్లిందని, బిజెపి పార్టీకి ఓటు వేస్తే గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ రావు మాటలు తప్ప చేతలు లేవన్నారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు నాకు సంస్కారం ఉంది అంటూ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులను బూతులు తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మూడేళ్లలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశానని చెప్పుకునే ఎమ్మెల్యే ఎక్కడి నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు.దుబ్బాక నియోజకవర్గానికి ఉప ఎన్నికలలో మీరు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో చెప్పాలన్నారు.నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు నేను ప్రశ్నిస్తేనే రాష్ట్ర ప్రభుత్వం చేసిందని,పనులు జరగకపోతే బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని అసత్య ప్రచారాలు చేస్తారన్నారు.రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీని, మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేది కూడా కేసీఆర్ అన్నారు.కావున దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాంపల్లి విష్ణు, పుట్ట నవీన్, స్వామి,బాలకృష్ణ,నవీన్, అజయ్,శివ కుమార్,శ్రీకాంత్,నాగరాజు, సాయిబాబు, చంద్రం,స్టాలిన్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి ఆశీర్వదించి

# గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తా..!

### : నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి





కౌడిపల్లి సూర్య మెజర్ న్యూస్,, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అసెంబ్లీకి పంపిస్తే గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ అందుబాటులో ఉంటూ మీకు సేవ చేస్తానని నర్సాపూర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి అన్నారు గురువారం నాడు మండల పరిధిలోని కంచనపల్లి, భుర్గుగడ్డ, పాంపల్లి, సదాశివ పల్లి, ధర్మసాగర్, కౌడిపల్లి తదితర గ్రామాలలో నర్సాపూర్ చిలుముల మదన్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వారు మాట్లాడుతూ అభివృద్ధిని కాంక్షించే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. 24 గంటల ఉచిత కరెంటు, సౌభాగ్య లక్ష్మితో మహిళలకు ప్రత్యేక గౌరవం, 3000 రూ, 400కే వంటగ్యాస్ అసైన్డ్ భూములకు పట్టాలు కల్పించి ప్రతి భూమి రైతులకు యాజమాన్య హక్కు కల్పిస్తామని ,ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో రైతులను మహారాజులను చేయాలని లక్ష్యంతో రైతుబంధు, కెసిఆర్ బీమాతో ప్రతి కుటుంబానికి ధీమాగా ఉంటుందని తెలిపారు. అభివృద్ధిని చేసే బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి తీసుకురావాలని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ గుప్తా ,పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ హైమద్, రాష్ట్ర నాయకులు చిలుముల ,నర్సింహారెడ్డి,నవీన్ రావు, దుర్గా రెడ్డి ,రాజీ రెడ్డి ,సర్పంచులు శోభ నర్సింగ్ రావు,తాటి అంజమ్మ నర్సింలు, ఎంపీటీసీలు, కాలేరు మంజుల శివాంజనేయులు, శివయ్య మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఎంపీటీసీ బోయిని లక్ష్మీ వీరయ్య, మహమ్మద్ నగర్ సొసైటీ డైరెక్టర్ గాదే రాయగిరి ఉపసర్పంచులు ,లక్ష్మీనారాయణ, విద్యార్థి విభాగం జిల్లా నాయకులు చల్లా శ్రీనివాస్ నాయకులు మహిపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తిరుపతి రెడ్డి ,రంగారెడ్డి, మైసగౌడ్ లింగం ,పుండరికం గౌడ్ ,యదగౌడ్ తాటి ఆంజనేయులు అమర్ సింగ్ మహిళ నాయకురాలు మట్ట నీరజ రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ల కౌడిపల్లి యువసేన సభ్యులు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే

# 6 గ్యారంటీలు అమలు చేస్తాం..!

- దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం వీస్తోంది..
- తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం..

: ఏఐసీసీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ వి. హనుమంతరావు.



పెద్ద శంకరంపేట్ సూర్య మెజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ వి హనుమంతరావు అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట లో ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.. మహిళలకు యువకులకు వాణిజ్య వ్యాపార సంస్థల దుకాణదారులకు కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే గ్యారంటీలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.. గతంలో 1972 1978లో ఇలాంటి కాంగ్రెస్ అనుకూల వాతావరణం ప్రస్తుత సమయంలో వీస్తుందని కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమన్నారు.. బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మ బలిదానాలు చేసిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో న్యాయం చేస్తుంది అన్నారు.. బి ఆర్ ఎస్ పార్టీ ధరణి పోర్టల్ ను తీసుకువచ్చి దొరలను ధనవంతులుగా చేస్తుందని విమర్శించారు.. ధరణి పోర్టల్ రావడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు.. సీఎం కేసీఆర్ కట్టించిన కాలేశ్వరం ప్రాజెక్ట్ మీటిగడ్డ కృంగిపోయిందని విమర్శించారు.. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని.. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా సంజీవరెడ్డిని గెలిపించాలని కోరారు.. బూరుగుపల్లి మాజీ సర్పంచ్ కాశీరాం బిజెపి నుండి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు... ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్.. సీనియర్ నాయకులు రాజేందర్ గౌడ్.. ఆర్యన్ సంతోష్ కుమార్.. దాచ సంఘమేశ్వర్ .. నాయకులు గంగారెడ్డి ... మైనార్టీ నాయకులు కాజీమ్ హుస్సేన్ రుమాల సాయిలు రామచందర్.. గాండ్ల సంగమేశ్వర్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మత సౌభ్రాతృత్వానికి నిదర్శనం కేసిఆర్ పాలన

- తెలంగాణ గంగా యమున తహసిబిల కలయిక
- మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ విశేష కృషి
- హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి
- తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మెహముద్ అలీ
- మైనార్టీల కోసం 2 కోట్లతో హుస్నాబాద్‌లో షాదీ ఖానా : సతీష్ కుమార్

కోహెడ మేజర్ న్యూస్:బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మెహముద్ అలీ హాజరయ్యారు హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు హుస్నాబాద్ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ లు అందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ మాట్లాడుతూ 2014 ,2018 లో ఆశీర్వదించారు 2023లో మూడవసారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటెయ్యాలని, ఈవీఎం మిషన్ పై కారు గుర్తు నాలుగో నెంబర్ పై ఉంటుందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ముస్లింల షాదీ ఖానా కోసం రెండు కోట్లు కేటాయించానని నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం మైనారిటీలకు అవసరమైన నిధులు అందించానని సతీష్ కుమార్ వెల్లడించారు.హోం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, మైనార్టీలకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపు, మైనారిటీ గురుకుల పాఠశాలలు, షాదీ ముబారక్, విదేశాలకు వెళ్లాలనుకునే మైనార్టీ విద్యార్థుల కోసం ఓవర్సీస్ పథకం, మైనారిటీ రిజర్వేషన్లు ద్వారా మైనారిటీలు అభివృద్ధి చెందుతున్నారని,కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని కాంగ్రెస్, బీజేపి పార్టీలు మైనార్టీలకు చేసింది ఏమీ లేదని మరొకసారి మన ఇంటి పార్టీ బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని మైనార్టీలకు పిలుపునిచ్చారు.హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ రెండు పర్యాయాలు వేలకోట్లతో అభివృద్ధి చేశాడు మూడోసారి ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని,వారి కుటుంబం తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ పార్టీకి, కేసిఆర్ కు వెన్నుదన్నుగా నిలిచిందని వారి తండ్రి కెప్టెన్ లక్ష్మీ కాంతారావు సైనికుడిగా, రాజకీయ నాయకునిగా, మానవతావాదిగా ప్రజలకు సేవ చేశారని ఆయన వారసునిగా సతీష్ కుమార్ మచ్చలేని నాయకుడు, మంచి మనిషి, నిరంతరం ప్రజాసేవకు అంకితమైన వాడు ఆయనను హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ వారి మెజారిటీతో గెలిపించుకోవాలని మెహముద్ అలీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకులరజిత వెంకన్న,ఎండి అన్వర్ భాష, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ సిరూర్ గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సింధోల్ల బాబుగొండ గారి కుమారుడు రాజనరసింహ వివాహ వేడుక సిరూర్ గ్రామంలో గురువారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. వారి మిత్ర బృందమైన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ , పిండ్లోడి రాజు ఆయనతో పాటు మంగలి శివ కుమార్, నల్లవల్లి అశోక్ ,తుకారం ,అనిల్ , వడ్ల నరేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కే వెంకటాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టిన గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండలం పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ జిల్లా నాయకుల దయాకర్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలుపొందిస్తాయన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు బిఆర్ఎస్ కు బ్రహ్మరథం పడుతున్నారని ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్,మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. మెదక్ నియోజకవర్గంలో పద్మ దేవేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి మాజీ ఎంపీటీసీ రాజలింగం గౌడ్ బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి టి.నందీశ్వర్ గౌడ్‌కి మద్దతుగా కౌన్సిలర్ పి. సరితా శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రోడ్ షో ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న బిజెపి అభ్యర్థి టి.నందీశ్వర్ గౌడ్
- బొల్లారం మున్సిపల్ లో పలు వార్డులలో, రోడ్ షో ప్రచారంలో పాల్గొన్న ఉత్తర ప్రదేశ్ గోరక్ పూర్ యం పి రవి కిషన్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని పటాన్ చేరు మాజీ ఎమ్మెల్యే టి.నందీశ్వర్ గౌడ్ బొల్లారం మున్సిపల్ లో రోడ్ షో, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బుధవారం బొల్లారంలోని హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం 22 వార్డ్ కౌన్సిలర్ పి.సరితా శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పఠాన్ చెరు అభ్యర్థి టి.నందీశ్వర్ గౌడ్ కు మద్దత్తుగా రోడ్ షో, గడప గడపకు ప్రచారం చేపట్టారు.అడుగు అడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్బంగా పి. సరిత శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోది చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ బీజేపీ పార్టీకి ఓటు వెయ్యండి అని,టి.నందీశ్వర్ గౌడ్ కి మద్దత్తు ఇవ్వాలని కోరారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ఓటు వేయవద్దని బిజెపికి ఓటు వేయాలని కోరారు. ఎందుకంటే మన బొల్లారం మున్సిపాలిటీలో త్రాగే నీరు కూడా ఇవ్వలేని ప్రభుత్వం బి ఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. మిషన్ భగీరథ నీరు ఇంటింటికి నల్ల అని కేసీఆర్ అన్నారు ఇంటింటికి నల్ల కాదు జనాలంతా పరిశ్రమల పొల్యూషన్ తో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా కబ్జాలని ధ్వజమెత్తారు ప్రభుత్వ భూమి అంతా కబ్జాలు కు గురవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి టి.నందీశ్వర్ గౌడ్, ఆశిష్ గౌడ్, బొల్లారం మున్సిపల్ బిజెపి మాజీ అధ్యక్షుడు వి.భరత్ చారి, బిజెపి యువ నాయకుడు. పుల్లగుల్ల విద్యా కాంత్ రెడ్డి, రోహిత్ సింగ్, బిజెపి సీనియర్ నాయకుడు టి. రవీందర్ రెడ్డి, మేఘనా రెడ్డి, స్రవంతి రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, లక్ష్మణస్వామి, మహిళలు బిజెపి కార్యకర్తలు, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు విజయవంతం చేయడానికి కదిలిన బిఆర్ఎస్ శ్రేణులు

బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం ప్రజా ఆశీర్వాద సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



జిన్నారం మేజర్ న్యూస్:పటన్ చేరు నియోజకవర్గంలో గురువారం రోజు చేపట్టిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న సభకు బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయడానికి స్వచ్ఛందంగా బి ఆర్ ఎస్ శ్రేణులు, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధ్యక్షుడు వి.హనుమంత్ రెడ్డి తరలి వెళ్తున్నామని కొలన్ రోజా బాల్ రెడ్డి తెలిపారు.బొల్లారం మున్సిపల్ నుండి దాదాపు 12 బస్సులు,100 కార్లు,ఆటోలు 3,000 మంది ప్రజలతో ఎమ్మెల్యే గూడెం మైహిపాల్ రెడ్డి ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభకు వెళ్తున్నామని తెలిపారు.ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ తెచ్చిన సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని ప్రజలు మరువలేరని దేశాన్ని దోచుకునే పార్టీ కాంగ్రెస్, బిజెపి పార్టీలు అని అన్నారు.కాంగ్రెస్,బిజెపి,బి యస్ పి పార్టీకి మా పటన్ చేరు నియోజకవర్గంలో డిపాజిట్ కూడా రాదని అన్నారు. బి ఆర్ ఎస్ గెలుపు ఖాయమని ఎవరు ఆపలేరని కొలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు.

## చెరువులో పడి ఇద్దరు మహిళల మృతి

**: దశదినకర్మలో విషాదం**

చేగుంట మేజర్ న్యూస్:- దశదినకర్మలో పాల్గొన్న ఇద్దరు మహిళలు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట మండలం పోచంపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పోతాన్ పల్లి గ్రామానికి చెందిన బర్రె దీపారాణి ఇటీవల మృతి చెందగా ,దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొనేందుకు సమీప బంధువులు రాగా, కార్యక్రమాలు ముగిసిన అనంతరం స్థానిక ఊర చెరువుకు వెళ్లారు . స్నానం చేయడానికి అందరూ చెరువులోకి దిగారు. స్నానం చేస్తుండగా గ్రామానికి చెందిన బర్రె రేణుక (40 ),బర్రె లలిత (41 )చెరువులో జారిపడి మృతి చెందారు. బంధువులందరూ చెరువు సమీపంలో ఉన్నప్పటికీ మునుగుతున్న మహిళలను కాపాడలేకపోయారు. అనంతరం మృతదేహాలను చెరువుగట్టు పైకి తీసుకువచ్చారు.



దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు మృతి చెందడంతో పోతాన్పల్లి గ్రామం శోకసంద్రమైంది.

# అయ్యాకు ఫామ్ హౌస్ కొడుకుకు గెస్ట్ హౌస్

- వారికి రెస్ట్ ఇచ్చే టైం వచ్చింది
- పాలన మరిచి ఫామ్ హౌస్ లలో పంటున్నరు
- బి ఆర్ ఎస్ మేనిఫెస్టో లో ఏముందో కేటీఆర్ కి తెలువదు
- కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో - లేదంటే బట్టలుడాదిస్తా
- రఘునందన్ రావుని భారీ మెజారిటీ తో గెలిపించండి
- దౌల్తాబాద్ రోడ్ షోలో ఎంపీ ధర్మపురి అరవింద్





రాయపోల్/ దౌల్తాబాద్, మేజర్ న్యూస్: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాబందుల పాలయ్యిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. దుబ్బాక బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు కి మద్దతుగా మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అయ్యా ఫామ్ హౌస్ మాస్టర్, కొడుకు గెస్ట్ హౌస్ మాస్టర్ అని వారికి తెలంగాణ ప్రజలు రెస్ట్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నారని పేర్కొన్నారు.యువత కు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి లేదు,రైతులకు రుణమాఫీ లేదు, ఉచిత ఎరువులు లేవు ఐనా బి ఆర్ ఎస్ కు ఎందుకు ఓటు వేయాలో ప్రజలు ఆలోచించాలని కోరారు. దళిత బంధు, బిసి బంధు బి ఆర్ ఎస్ రాభందుల పాలయ్యిందని, అయ్యా కొడుకులను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ని లుచ్చా అని మాట్లాడిన కేటీఆర్ కు బి ఆర్ ఎస్ మేనిఫెస్టో లో ఏముందో తెలువదని ఎద్దేవా చేసారు. నిరుద్యోగ బిడ్డలకు నిరుద్యోగ భృతి ఇస్తానని, ఉచిత ఎరువులు ఇస్తానని మోసం చేసిన కే సి ఆర్ పెద్ద లుచ్చా అని మండిపడ్డారు. కేటీఆర్ రేపో ఎల్లుండో కోరుట్లకు వస్తవాట నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడు, లేదంటే బట్టలు ఉడాదిస్తానని హెచ్చరించారు. కే సి ఆర్ బిడ్డ కవితమ్మ లిక్కర్ రాణి అని, నిజాలు మాట్లాడితే నన్ను చెప్పుతో కొడుతానని ప్రగల్బాలు పలుకుతుందని పేర్కొన్నారు. 27 నుంచి గ్రామాలలోకి డబ్బుల సంచులు వస్తాయని, ఓటుకు 5వేలు పంచడానికి వెనుకాడరని అన్నారు. ఎన్ని డబ్బులు ఇచ్చిన తీసుకోండి కానీ ఓటు మాత్రం పువ్వు గుర్తుకు వేయాలని కోరారు. దుబ్బాక ప్రజల గొంతుక అసెంబ్లీ లో నినాదిస్తున్న రఘునందన్ రావు ని రెండవ సారి భారీ మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉద్యమం లో 6 సంవత్సరాలు, కే సి ఆర్ పాలనలో 10 సంవత్సరాలుగా నోటిఫికేషన్లు లేక యువత ఒక తరం నాశనమై పోయిందని ఆ పాపం కే సి ఆర్ దేనని అన్నారు. గల్లీగల్లికి బెల్ట్ షాపులు పక్కనే పర్మిషన్ రూంలు పెట్టి తెలంగాణ యువత ను కే సి ఆర్ మత్తులో ముంచుతున్నారని మండిపడ్డారు. ఉచిత రేషన్, దేశములో 4 కోట్ల ఇండ్లు కట్టి మహిళల పేరు మీద ఇచ్చిన ఘనత మోడీకే దక్కుతుందని పేర్కొన్నారు. పంట భీమా రావాలన్న, ఉచిత ఆరోగ్య భీమా కావాలన్న బీజేపీ కి ఓటు వేయాలని కోరారు. బీజేపీ గెలిస్తే 4 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం, బెల్ట్ షాపులు బంద్ చేపిస్తాం అని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో రైతుల పొట్ట గోడుతున్నారని పేర్కొన్నారు.

## 10 ఏండ్ల పాలనలో ఏం చేసారో చెప్పాలి.

బి ఆర్ ఎస్ అధికారం లో వున్నా 10 యేండ్ల కాలంలో దుబ్బాక నియోజకవర్గం అభివృధి కి ఏం చేసారో చెప్పాలని, ఇన్ని రోజులు చేయని వాళ్ళు ఇప్పుడు గెలిపిస్తే అభివృధి చేస్తారని గ్యారంటీ ఎందని దుబ్బాక బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు ప్రశ్నించారు. నియోజకవర్గం లో ఒక కొత్త గ్రామ పంచాయతీ భవనం కట్ట చేతకాని దద్దమ్మలు, ఒక కూరగాయల మార్కెట్ కట్టలేని దద్దమ్మలు ఎన్నికలు రాగానే పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.రెండున్నర యేండ్లుగా ఏం చేసావని అడిగే వారు దౌల్తాబాద్ నుంచి చేగుంట వరకు 13 కోట్లతో రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. మంజూరు చేయించానని తెలిపారు. ఇక్కడ రోడ్డు ఉందని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కి తెలియదని ఏద్దేవా చేసారు. అధికారం లో వున్నా ఏడు ఏండ్లలో 100 ఇళ్ళు కూడా పంచడం కానీ సన్నాసులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. దుబ్బాక ప్రజలు గొంతుకగా పనిచేస్తున్న తనను మరో సారి ఆశీర్వదించాలని కోరారు. బి ఆర్ ఎస్ మంత్రులు, నాయకుల తిట్లే దీవెనలుగా ముందుకు సాగుతనని వారిలా బజారు బాష మాట్లాడి సంస్కార హినున్ని కదలచుకోలేదని పేర్కొన్నారు. దుబ్బాక అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతనని తెలిపారు. దుబ్బాక కు రింగ్ రోడ్డు కావాలని ప్రభుత్వానికి దరఖాస్ పెట్టింది వాస్తవం కాదా అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ బహిరంగ సభ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్పీ ఎస్పీజీ బృందం

తూప్రాన్ :మేజర్ న్యూస్ : ఈనెల 26న తూప్రాన్ లో ప్రధాని నరేంద్ర మోడీ గారి బహిరంగ సభ సందర్భంగా సభాస్థలి పనులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, ఎస్పీజీ ఇంటెలిజెన్స్ బృందం పండ్లను పరిశీలించారు ప్రధానమంత్రి రాక సందర్భంగా తెలిపారులు మూడు హెలిపాడ్లు వేదిక పార్కింగ్ స్థలాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎన్ని నియోజకవర్గాలు ఉంటే ఎంత మంది ప్రజలు బహిరంగ సభకు వస్తారు వాటి ఏర్పాట్లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు..



# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.పట్లోళ్ళ సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ ; ఎన్నికలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ జుక్కల్ మరియు తండా చందాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అక్క చెల్లెళ్లకు కళ్యాణ లక్ష్మితో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం పథకాలను ఇంటింటా ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు వివరించాలని కోరారు చందాపూర్ గ్రామంలో శంకర్ మే కూతురి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి వారికీ ప్రభుత్వం ఏర్పాటు అయితే కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ప్రవేశ పెట్టడం జరుగుతుంది అని నూతన వధూవరులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ రమేష్ చౌహన్ మండల పార్టీ అధ్యక్షులు తయార్ అలీ వినయ్ సర్పంచ్ ఈరన్న అంజయ్య దత్తు శేఖర్ నర్సింహా రెడ్డి రమేష్ రెడ్డి విలాస్ నర్సిములు గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ ; నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ ఖాజాపూర్ గ్రామానికి చెందిన మాజీ మండల బిఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు కుర్మా సంగం సిర్గాపూర్ మండల అద్యక్షులు హన్మండ్లు అధ్వర్యంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 200 మందితో గురువారం మాజీ ఎంపీ సురేష్ శేట్కర్ నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పట్లోళ్ళ సంజీవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రమేష్ పండరి హోన్మండ్లు జైపాల్ పండరి రమేష్ నరేందర్ నాందేవ్ జనార్ధన్ వల్ల రమేష్ గైని సాయిలు తదితర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎంపీ సురేష్ శెట్క ర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.పట్లోళ్ళ సంజీవ రెడ్డి ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని ఏ అవసరం వచ్చినా మా ఇల్లు తలుపులు మి కోసం తెరిచే ఉంటాయి అని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.